

6

## శీతల గాలులతో వణుకుతున్న ఏజెన్సీ జనం

జిల్లాలో పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు - ఇబ్బందులు పడుతున్న జనం


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 27 డిసెంబర్ 2025 | ■ 11 పేజీలు




# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి ■ సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి

■ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేంద్రీకృతమైన అవినీతి ■ అవినీతి పార్టీలకు ఆదిలాబాద్ నుంచే పాతరేయాలి

■ నిజాయితీకి ప్రతిరూపం వాజ్‌పేయి ■ మౌలిక వసతుల కల్పనకు చర్యలు ■ త్వరలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం

■ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు ■ రిమ్స్‌లో నూతన క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభం

కేంద్ర ప్రభుత్వం వైద్య విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మన దేశ విద్యార్థులు వైద్య విద్య కోసం ఇతర దేశాలకు వెళ్తున్నారని అక్కడ నాసిరకం విద్యను అభ్యసిస్తున్నారని.. అలాంటివి జరగకుండా మనదేశంలోనే నాణ్యమైన వైద్య విద్యను అందించేలా ప్రధాన మంత్రి మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందుకు దేశంలో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల స్థాపించడంతో పాటు మెడికల్, పీజీ సీట్లు పెంచేలా యోచిస్తున్నారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 23.75కోట్లతో రిమ్స్‌లో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్‌ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉండే ప్రాంతమని.. వ్యవసాయం తప్పితే మిగితా రంగాల్లో ఉపాధి తక్కువగా ఉంటుందని తెలిపారు. గతంలో వాజ్ పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన జాతీయ రహదారులు నేడు అనేక ఫలితాలు ఇస్తున్నాయని గుర్తు చేశారు.



10



2

## సోయా రైతులను ఆదుకోవాలి

■ కిషన్ రెడ్డిని కోరిన మంత్రి జూపల్లి ■ నాఫెడ్ ద్వారా సోయా కొనుగోళ్లు చేపట్టాలి

■ నేరడిగొండ మార్కెట్ యార్డులో రైతులను కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి..

సోయాబీన్ సాగు చేసి ఇబ్బందుల్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ ద్వారా తక్షణమే కొనుగోళ్లు జరిపించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనలో ఉన్న కిషన్ రెడ్డిని పెన్‌గంగా గెస్ట్ హౌస్‌లో మంత్రి జూపల్లి కలిసి రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులతో కలిసి వారి సమస్యలను కిషన్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత దెబ్బతినడంతో పాటు రంగు మారిదని.. ఇది రైతులకు మరింత శాపంగా మారిందని వివరించారు.

### త్వరలోనే ఆదిలాబాద్‌కు
## ఎయిర్‌పోర్ట్

ఆదిలాబాద్‌లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విమానాశ్రయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన స్థానిక ఎయిర్‌పోర్టు మైదానాన్ని సందర్శించి, విమానాశ్రయ ఏర్పాటుకు ప్రతిపాదిత స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.





11

## ప్రాదేశిక ఎన్నికల్లోనూ సత్తా చాటాలి

■ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ■ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

■ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అభివృద్ధిపై దృష్టిసారించాలి ■ మంత్రి జూపల్లి కృష్ణారావు..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కోరుకునే ప్రజా పాలనకొనసాగిస్తుందని రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో డీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆయన అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారందరిని శాలువాలతో సత్కరించారు. సర్పంచ్ ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులు సత్తాచాటారని అలాగే రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇంతకు రెట్టించిన ఉత్సాహంతో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సోయా రైతులను ఆదుకోవాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరిన మంత్రి జూపల్లి
- సోయా రైతుల కష్టాలను వివరించిన జూపల్లి
- నాఫెడ్ ద్వారా సోయాబీన్ కొనుగోళ్లు చేపట్టాలి
- నేరడిగొండ మార్కెట్ యార్డులో రైతులను కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
సోయాబీన్ సాగు చేసి ఇబ్బందుల్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ ద్వారా తక్షణమే కొనుగోళ్లు జరిపించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనలో ఉన్న కిషన్ రెడ్డిని పెన్ గంగా గెస్ట్ హౌస్‌లో మంత్రి జూపల్లి కలిసి రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులతో కలిసి వారి సమస్యలను కిషన్ రెడ్డికి వివరించారు.

**రైతుల కష్టాలను వివరించిన మంత్రి...**
ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత దెబ్బతినడంతో పాటు సోయాబీన్ రంగు మారిదని.. ఇది రైతులకు మరింత శాపంగా మారిందని వివరించారు. మార్కెట్ యార్డుల్లో రైతులు తమ పంటను విక్రయించేందుకు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారు. కొనుగోళ్లు నిలిచిపోవడంతో గ్రామాల్లోని రైతుల ఇళ్లలోనే సోయా నిల్వలు పేరుకుపోయాయి. కేంద్రం చొరవ తీసుకుంటేనే రైతులకు మద్దతు ధర దక్కుతుంది" అని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.



**నేరడిగొండ మార్కెట్ యార్డులో ఆకస్మిక తనిఖీ...**
కేంద్ర మంత్రితో భేటీకి ముందు మంత్రి జూపల్లి కృష్ణారావు నేరడిగొండ మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ పంటతో వేచి ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వారికి హామీ ఇచ్చారు. సోయాబీన్ కొనుగోళ్లలో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర వ్యవసాయ శాఖకు లేఖ రాశారని మంత్రి జూపల్లి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, కేంద్రం సానుకూలంగా స్పందించి నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# సిరాల ప్రాజెక్ట్ ద్వారా 600 ఎకరాలకు సాగునీరు అందిస్తాం

**ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**
**రబీ పంటలకు సాగు నీటి విడుదల**

**ముథోల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
సిరాల ప్రాజెక్టు ద్వారా 600 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం సిరాల ప్రాజెక్ట్ కాలువ ద్వారా రబీ పంటకు సాగునీటిని విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీ వర్షాలకు గత రెండు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు కట్ట తెగిపోతే, ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 12 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పూర్తి చేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేసిన సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు చెప్పారు. నిధులు మంజూరైనా ఏడాది కాలంలోనే కాంట్రాక్టర్ పనులు



పూర్తి చేయడాన్ని ఆయన అభినందించారు. నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ఈ క్రమంలోనే చెరువుల నిర్మాణానికి, లిఫ్టల పునః ప్రారంభానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇ. ఇ. అనిల్ కుమార్ సిరాల, ఇలేగాం, దేగాం గ్రామ సర్పంచ్‌లు కదం సునంద, సిరం రాజమణి శ్రీనివాస్, సిరం సుష్మరెడ్డి, చింతల్ బోరి సర్పంచ్ పండిత్ రావ్ పటేల్, మాజీ ఎంపిపి రజాక్, సీనియర్ నాయకులు సొలంకి భీంరావ్, నాయకులు కాంబ్లె సుభాష్ చంద్రకాంత్ పటేల్, బాలాజీ పటేల్, వెంకట్ రావ్ పటేల్ ఉపసర్పంచ్‌లు శివాజీ, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ భవన్‌లో దొంగతనం

**లక్షెట్టిపేట, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రెస్ క్లబ్ భవన్‌లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ప్రెస్ క్లబ్ భవన్ తలుపు ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. ప్రెస్ క్లబ్‌లో ఉన్నటువంటి ల్యాప్ టాప్‌ను దొంగిలించినట్లు సమాచారం. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తూ మందుబాబులకు అడ్డాగా మార్చుకుంటున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




**మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌కు**

## రూ.74.50 లక్షలు మంజూరు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని మోదేలలో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ రూ. 74.50 లక్షలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంజూరు చేపించడం చరిత్రలో నిలిచిపోతోందన్నారు. రైతుల ఎన్నో ఏండ్ల కలను నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. రైతులకు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ద్వారా న్యాయం చేసేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని వివరించారు. నియోజకవర్గంను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రేమ్ సాగర్ రావు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం జిల్లా ఆర్టీయె మెంబెర్ అంకతి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆరిఫ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, డీసీసీ అధికార ప్రతినిది పూర్ణచేందర్ రావు, సర్పంచ్ నగేష్, గొల్ల కాంతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి పాల్గొన్నారు.



# ఐసీటీ జిల్లా అధ్యక్షురాలుగా ఆదివాసీ బిడ్డ

## ఘనంగా సన్మానించిన గ్రామస్తులు..!

**జైనూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జైనూరు మండలంలోని మార్లవాయిలో ఐసీటీగా విధులు నిర్వహిస్తున్న గేడం లక్ష్మి జిల్లా అధ్యక్షురాలుగా నియమితులయ్యారు. పదోన్నతి పొందిన లక్ష్మిని పవర్ గూడ యువ చైతన్యం యుత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గేడం భరత్, గేడం బాలే రావు ఆమెను సన్మానించారు. నేటి సమాజానికి కంప్యూటర్ విద్య అత్యవసరమని, ఎంతో కష్టపడి ఒక గిరిజన యువతి కంప్యూటర్ విద్య నేర్చుకొని గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు మెలకువలు నేర్పిస్తున్నారని వెల్లడించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ నేర్పిస్తూ జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన గేడం లక్ష్మి ఆదివాసి సమాజానికి గర్వకారణమని పావర్ గూడా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులు టీచర్లుగా ఎంపికవ్వడం గొప్ప విషయం కాగా.. గేడం లక్ష్మీని అధ్యక్షురాలుగా నియమించడం మరింత గొప్ప విషయమని యూత్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పటేల్ దేవారిలు, మహిళలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.





# సర్పంచులకు సన్మానం

**సాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో నేతకాని సర్పంచులకు సన్మాన కార్యక్రమం**
**సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలి**

**జన్నారం, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
గ్రామాలను ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నేతకాని సర్పంచుల అభినందన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిని ప్రసాద్ నేత చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. నేతకాని కుల సంఘం మరియు విద్యార్థి సంఘం సంయుక్తంగా నిర్వహించన కార్యక్రమంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నేతకాని సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యార్థి నాయకుడు సాయిని ప్రసాద్ నేత పాల్గొని గెలుపొందిన వారిని శాలువతో సత్కరిస్తూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రసాద్ నేత మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని విజయంతో మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఏ వాగ్దానాలు అయితే ప్రజలకు ఇచ్చి గ్రామాలలో విజయం సాధించడం జరిగిందో ఆ వాగ్దానాలు అమలు కోసం కంకణబద్దులుగా పనిచేయాలని కోరారు. పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పన, పారిశుద్ధ్యం, మెరుగైన మంచినీటి విధానాన్ని అందించి ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా పనిచేయాలని సర్పంచ్‌లను ఆకాంక్షించారు. అలాగే ఉపసర్పంచులుగా వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని కూడా సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో నేతకాని కులసంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు బోర్లకుంట ప్రభుదాస్ జాడి శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్ మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్ సీనియర్ నాయకులు జునుగురి మల్లయ్య సుధాకర్ నందయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ రహిత సమాజమే సీపీఐ లక్ష్యం

## ఘనంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలు

**బెల్లంపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు బెల్లంపల్లిలో ఘనంగా జరిపారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం (బాసెట్టి గంగారం విజ్ఞాన్ భవన్) లో సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి పతాక ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఈ దేశంలో 1925 సంవత్సరం డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో ఎంఎన్ రాయ్, ఏ వల్లన్ రాయ్, అబాని ముఖర్జీ, రోసాపిట గోన్, మహమ్మద్ అలీ, మహమ్మద్ షఫిక్ నాయకత్వంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందన్నారు. ఆవిర్భావ తొలి జనరల్ సెక్రెటరీగా ఎస్వీ గాటే ఎన్నిక య్యారని తెలిపారు. ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో సీపీఐ ప్రముఖ పాత్ర పోషించిదన్నారు. తెలంగాణలో నైజాముకు వ్యతిరేకంగా దొరల దోపిడీకి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి చెందాలని , కార్మిక చట్టాల గురించి, పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి అనేకమైన పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదన్నారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామికవేత్తలకు దారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. సంపన్నులను మరింతగా సంపన్నులను చేస్తూ పేదలను నిరుపేదలుగా మారుస్తూ ప్రజాకంటక ప్రభుత్వంగా తయారయిందనీ ధ్వజమెత్తారు. ఈ పాసిస్తూ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరంతర ప్రజా పోరాటాలు చేయవలసి ఉన్నదన్నారు. సీపీఐకి నేటికీ 100 సంవత్సరాలు అవుతున్నందునా దేశమంతాఉత్సవాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బొందల లక్ష్మీనారాయణ, బీకేయంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాబు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు బొల్లం సోని, జిల్లా సమితి సభ్యులు రత్నంరాజం, నాయకులు బొంకూర్ రామచందర్, బండారి శంకర్, సమ్మయ్య, మహేందర్ రెడ్డి, తిరుపతి, శంకర్ గౌడ్, ఇనుముల రాయమల్లు, కలువల రాయమల్లు, శనిగారపు జక్కయ్య, స్వామిదాస్, అందుగుల రాజేందర్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**జన్నారం, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం మొర్రిగూడ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు జాటోత్ నందు సుజాత యశ్వంత్ బుఖ్య దేవేందర్ భదావత్ శ్రీను లావుడియా వజ్రా రవి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వార్డు మెంబర్లు అన్నారు కార్యక్రమంలో కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

**వాంకిడి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా ఆచూకీ గుర్తించి శుక్రవారం బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. జంబులధరి గ్రామానికి చెందిన బలవంతరావు వాంకిడి మార్కెట్ ప్రాంతంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. అదే రోజు స్థానిక వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ వివరాలు నమోదు చేసి, సెల్‌ఫోన్ ఆచూకీ కనుగొని స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.



# జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి

**కుభీర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శువైద్యాధికారిడాక్టర్ విశ్వజిత్ పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పల్సి గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మూగ జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుభీర్ సర్పంచ్ కందూరి సాయినాథ్ యాదవ్ గొర్రెలు, పశువులకు ఉచిత నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూగజీవాల ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన కుభీర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ సాయినాథ్‌ను శాలువా, పూల మాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుభీర్ పవిశ్వజిత్ పటేల్, సిబ్బంది పోశెట్టి, పుప్పాల అవినాష్, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలి

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని ముల్కల్లలో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించక పోవడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1952 నుంచి అసెంబ్లీకి 94 మంది మహిళలు ఎన్నిక అయితే అందులో 54 మంది మహిళలు అగ్రకులాల మహిళలే అని, రాష్ట్ర జనాభాలో అగ్రకులాల మహిళల శాతం కేవలం రెండు శాతం మాత్రమే అని అన్నారు . రాష్ట్ర జనాభాలో బీసీ మహిళల శాతం 30 శాతం ఉన్నా బీసీ మహిళలు ఎన్నికయింది కేవలం ఎనిమిది మంది బిసి మహిళలు మాత్రమే అని, ఇది వివక్ష కాదా అని అడుగుతున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ మహిళలకు పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు బిసి మహిళలకు జనాభా దామాషా ప్రకారం 30 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని మహిళా సమాజం ముందు ఎండగడతామని, బీసీ మహిళల ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న చారి, ఎస్ శ్రీనివాస్, ఆర్ వెంకట్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో పక్షులకు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజా విక్రయాలపై వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం అశోక్ రోడ్డులోని దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శ్రీనివాస్, బుర్రెవర్ వంశీకృష్ణ, గుండవేని శ్రీకాంత్ షాపుల నుండి చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే రామారావు పటేల్

**కుభీర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర వెల కట్టలేనిదని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని శివుని తండాలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విజయోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, పల్లె బాటలు, జీపీ బిల్డింగులు, వ్యవసాయ క్షేత్రాలకు మట్టి రోడ్లు తదితర పనులను చేపట్టి గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం జీపీ లకు ఇచ్చే నిధులు శూన్యమన్నారు. శివుని తండా గిరిజన ప్రజల సౌకర్యార్థం తారు రోడ్డు నిర్మాణం, తదితర పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు జగదంబా, సేవాలాల్ ఆలయాల్లో ఆయన పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాథోడ్ దేవుకాబాయి విశాల్, బీజెపి మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, వడ్డం నాగేశ్వర్, సాంవ్లీ రమేష్, రాథోడ్ శంకర్, గులాబ్ నాయక్, జాదవ్ గణపతి, వెంకట్రావు పటేల్ పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**జన్నారం, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సీనియర్ సిటిజన్ కార్పొరేషన్ జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నూతన క్యాలెండర్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ తో పాటు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఉపాధ్యక్షులు పిట్ట రాజారావు ప్రధాన కార్యదర్శి దుర్గం రాజలింగం కార్యదర్శి గోబ్రీయల్ కోశాధికారి పుల్లయ్య విశ్రాంత సంఘం కోశాధికారి పి రాజయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ గౌడ్ జాయింట్ సెక్రటరీ నాయిని లచ్చన్న అన్నం సత్యనారాయణ లావుద్య దశరథ చింత రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా బెల్లంపల్లిలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**బెల్లంపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏఎంసీ గ్రౌండ్ లో మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను బెల్లంపల్లి ఏసీపీ ఎ. రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పెడమార్గం పట్టకుండా ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో అవసరమన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని సాధించి బెల్లంపల్లికి పేరు తేవాలన్నారు. ఈ లీగ్ టోర్నమెంట్ ను మూడు విభాగాలుగా ఏబీసీ పేరుతో విభజించి పోటీలు నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, సీనియర్ క్రికెటర్ ఈగ వెంకటస్వామి, అకాడమీ ఇన్చార్జ్ అల్లం వెంకటేశ్వర్లు కోచ్ జాడి శేఖర్, సీనియర్ క్రికెటర్లు బూదే సత్తి, గీస రాములు, జి శ్రీనివాస్ చారి, అల్లం గౌతం, పీఏటీ హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ వివిధ శాఖలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ అన్నారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పిస్తామ ని వేతనాలు పెంచుతామని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ శతవసంతాలు



**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజన్న జెండాను ఎగురవేశారు. పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ పార్టీ పేదల కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. రాజు గంగామణి రామ్ లక్ష్మణ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివాణ మందు పంపిణీ



**వాంకిడి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** మండలంలోని బంబారలో శుక్రవారం పశు వైద్యాధికారి డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో జీవాలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బంబార గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజి గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ... గొర్రెల, మేకల పెంపకదారులు సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా మేకల, గొర్రెల పెంపకదారులు మందులు తప్పనిసరిగా తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడ సంతోష్, మండల పశువైద్య సిబ్బంది గణపతి , రాజు , నరేష్ , వినోద్, శ్రీకాంత్, గ్రామస్తులు మహేష్, రాంచం దర్, పోషణ, సాంబయ్య, గోపాల్, నగేష్, బాలాజీ పాల్గొన్నారు.

## జాతీయ సభలో న్యాయవాదులు

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో నిర్వహిస్తున్న న్యాయవాద పరిషత్ 17వ జాతీయ సదస్సులో నిర్మల్ జిల్లాకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేర్ నరేందర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర వంటి పలు అంశాలపై వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి చర్చించామని తెలిపారు.

# పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో విద్యార్థిని అంకిత ప్రసంగం



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి, పండిత్ మదన్ మోహన్ మలవ్య జయంతులను పురస్కరించుకొని భారత పార్లమెంట్‌లో డిసెంబర్ 25న నిర్వహించిన 'నో యు ఆర్ లీడర్' కార్యక్రమంలో తెలంగాణకు చెందిన విద్యార్థిని కే. అంకిత పాల్గొని ప్రసంగించడం రాష్ట్ర విద్యారంగానికి గర్వకారణంగా నిలిచింది. పార్లమెంటరీ రిసర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ, భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎంపికైన యువత పాల్గొన్నారు. ఈ అవకాశం పొందిన విద్యార్థులు పార్లమెంట్ భవన సముదాయంలో జరిగే జాతీయ నాయకుల జన్మదిన వేడుకల్లో పాల్గొనే గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన 36 పాఠశాలలను ఎన్‌సీఈఆర్‌టీ గత నెలలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చినవి ఎంపిక చేసింది. తెలంగాణ నుంచి ఎంపికైన నాలుగు పాఠశాలల్లో నిజామాబాద్ జిల్లా రేంజర్ల మండలం ముప్కాల్‌లోని జడ్‌పీ హైస్కూల్ ఒకటి. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని కే. అంకిత, గైడ్ టీచర్ సుద్ధపల్లి మల్లేష్ పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో తమ సైన్స్ ప్రాజెక్ట్ ఆవిష్కరణ గురించి, అటల్ బిహారి వాజ్ పేయి గొప్పతనం గురించి నాలుగు నిమిషాల పాటు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి, ఇతర కేంద్ర మంత్రులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, విద్యార్థులందరూ భవిష్యత్తులో అటల్ బిహారి వాజ్ పేయి లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కే. అంకితకు ఈ అరుదైన అవకాశం రావడానికి సంబంధించిన ఇన్విటేషన్ లెటర్, విమాన టికెట్లు, ఇతర పత్రాలను ఎన్‌సీఈఆర్‌టీ న్యూఢిల్లీ వారు మెయిల్ ద్వారా పాఠశాలకు పంపారు. కార్యక్రమం తర్వాత విద్యార్థులకు న్యూఢిల్లీలోని వివిధ చారిత్రక, సాంస్కృతిక స్థలాలను చూపించే అవకాశం కల్పించారు. పార్లమెంట్‌లో ప్రసంగించే ఈ అవకాశం తమ పాఠశాలకు రావడం పట్ల డీఈఓ అశోక్, డీఎస్ఓ గంగా కిషన్, పాఠశాల హెడ్‌మాస్టర్ రవికుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని కే. అంకితను, గైడ్ టీచర్ సుద్ధపల్లి మల్లేష్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ఈ చిన్న విద్యార్థిని దేశ రాజధానిలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రసంగించడం రాష్ట్ర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అందరూ భావిస్తున్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకం

### ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



**కుభీర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమైనదని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం కుభీర్ మండలంలోని శివుని తండాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విజయోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సేవ చేయాలన్న తపన కలిగిన ప్రతి సర్పంచ్ తన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం వెచ్చించే నిధులను సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, పల్లె బాటలు, జిపి బిల్డింగులు, వ్యవసాయ క్షేత్రాలకు మట్టి రోడ్లు తదితర పనులను చేపట్టి గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. అంతకుముందు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు గిరిజన తండా వాసులు తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భాజా భజంత్రీలు, మంగళ హారతులతో ఆయనను వేదిక పైకి తీసుకెళ్లారు. అక్కడ జగదంబ సేవాలాల్ ఆలయాల్లో ఆయన పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి తారు రోడ్డు, సిగ్నల్ సురేఖ తండాలు పడుతున్న ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ లేదా ఎయిర్టెల్, జియో లాంటి ఏదో ఒక టవర్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాథోడ్ దేవుకాబాయి విశాల్, బీజేపి మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, నాయకులు నాగేశ్వర్, రమేష్, రాథోడ్ శంకర్, గులాబ్ నాయక్, గణపతి, వెంకట్రావు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పోరాటానికి కృషి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న స్థాపించబడిన ఈ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో సమరాలు, త్యాగాలు చేసిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో పలువురు విప్లవకారులు, దేశభక్తులు కలిసి కాన్పూర్‌లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు సభ నిర్వహించారని, అదే సీపీఐ ఆవిర్భావ దినమని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై పాలకులపై పోరాటాలు నిర్వహించి అగ్రభాగాన నిలిచిన పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని, దొరల బురుజులపై బరిసెలతో దాడి చేసి, రజాకార్లతో పోరాడి విజయం సాధించిందన్నారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడి, నైజాం పాలనను తరిమికొట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర అపూర్వమని చెప్పారు. "దున్నేవాడికే భూమి" నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు అపార త్యాగాలు చేశారని, పీడిత ప్రజల కోసం వెలలేని పోరాటాలు చేశారని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయాకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సీపీఐ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి దివాకర్ గౌడ్, సీపీఐ జిల్లా నాయకులు పిడుగు శంకర్, సీపీఐ మండల కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శబరిమల క్షేత్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిష్టతో ఇరుముడి కట్టుకుని కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల చేరుకున్నారు. ఎమ్మెల్యే తన బృందంతో కలిసి పదునెట్టంబడి ఎక్కి మణికంఠ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## సమ్మక్క, సారక్క జాతర వైభవంగా నిర్వహించాలి



**మందమర్రి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** మందమర్రి పాలవాగు ఒడ్డున జనవరి 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క సారక్క జాతరను వైభవంగా నిర్వహించాలని మందమర్రి జీ. ఎం రాధాక్రిష్ణ అధికారులను ఆదేశించారు. జీ. ఎం కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతర ఏర్పాట్లకు సంబంధించి అన్ని విభాగాల అధికారులు ఇప్పటి నుంచే పనులు సమీక్షించుకోవాలని సూచించారు. గుర్తింపు సంఘం నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు మహా మండల పూజ

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల పట్టణంలోని ప్రసన్నాంజనేయ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు జరుపబడే సామూహిక మహా మండల పూజ మహోత్సవానికి హిందూ భక్తజనం అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఆయుష్ సేవలు అంతంతే

## మరో వైపు మందుల కొరత - అధికారులు చొరవ తీసుకుంటేనే మెరుగైన వైద్యం

**జైనూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ఆయుష్ ఆయుర్వేదం యోగా యునానీ (హెూమియో) విభాగంలోని వైద్య సేవలు జిల్లాలో అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సంప్రదాయ వైద్యాన్ని బలోపేతం చేయాలనే భావనంతో కేంద్ర ప్రభుత్వం వీటిని ప్రారంభించినా క్షేత్ర స్థాయికి వచ్చే సరికి ఆశించిన ఫలితం దక్కడం లేదు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎన్హెచ్ఎం పరిధిలో ఈ కేంద్రాలు కొనసాగుతున్నా వైద్యుల ఖాళీలు, మందుల కొరత వెక్కిరిస్తోంది. ఈ విభాగం సేవల కోసం బాధితులు ఆసక్తి చూపుతున్నా ప్రభుత్వ పరంగా వసతులు, సౌకర్యాలు కల్పించక పోవడంతో ప్రైవేటును ఆశ్రయించాల్సిన పరిస్థితి. జిల్లా వ్యాప్తంగా ఆయూష్ కేంద్రాలు పీహెచ్సీ (ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రం), సీహెచ్సీ (సామాజిక ఆరోగ్య కేంద్రం)లల్లోనే కొనసాగుతున్నాయి. పక్కనున్న మంచిర్యాల పట్టణంలో హోమియో ఆయుష్ ఆయుర్వేదం క్లినిక్లు పదుల కొద్దీ ఉండడంతో జిల్లా వాసులు వెళ్ళాల్సి వస్తోంది.

**పీహెచ్సీలకు వచ్చే వారితోనే..**

ఆయుష్ కేంద్రాలు పీహెచ్సీలు. సీహెచ్సీలలో కొనసాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో వాటి మనుగ డ కోసం సిబ్బంది



మందుల కొరత లేదన్నట్లుగా చూపించేం దుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యలను ఆధిగమించేందుకు పీహెచ్సీకి వచ్చే వారినే కొందరిని ఆయూష్ వైద్యం పొందుతున్నట్లు వివరాలు నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఇలా జిల్లాలోని పలు కేంద్రాల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**జిల్లాలో పరిస్థితి ఇలా..**

మొత్తం 20 కేంద్రాలు ఉన్నాయి. ఇందులో శాశ్వత కేంద్రాలు 10: ఆయుర్వేదం విభాగానికి చెందినవి: 6(బెజ్జూర్, బిబ్రా, చిర్రకుంట, వాంకిడి, గురుడుపేట, పంగిడి) హెూమియో విభాగం: 2. (సిర్పూర్(టి) ఉషే గాం), యూనానీ విభాగం 2, (కెరమెరి, కాగజ్నగర్) కేంద్రాల్లో ఉండాల్సిన సిబ్బంది: 30ప్రస్తుతం ఉన్న వారు: 20: ఖాళీలు: 10 (ఇందులో ప్రధానంగా మెడికల్ అఫీసర్లు నలుగురు, ఫార్మసిస్టులు ఆరుగురు) ఎన్అర్హెచ్ఎం(నేషనల్ రూరల్ హెల్త్ మిషన్) కింద కొనసాగుతున్నవి 10: ఆయుర్వేదం విభాగం 3. (ఆడ, గిన్నెధరి, లింగాపూర్), హెూమియో: 5(ఆసిఫాబాద్, ఈజ్గాం, పెంచికలపేట, రెబ్బెన, తిర్యాణి) యూనానీ: 2 (జైనూర్, కౌటాల) మొత్తం సిబ్బంది: 30 పని చేస్తోంది: 18, ఖాళీలు: 12 (ఇందులో మెడికల్ అఫీసర్లు ఇద్దరు, ఫార్మసిస్టులు ఆరుగురు, మిగితా ఇతర సిబ్బంది), జిల్లాలో మొత్తం 20 శాశ్వత కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 10: ఆయుర్వేదం విభాగానికి చెందినవి: 6(బెజ్జూర్, బిబ్రా, చిర్రకుంట, వాంకిడి, గురుడు పేట, పంగిడి) హెూమియో విభాగం: 2. (సిర్పూర్(టి) ఉషేగాం), యూనానీ విభాగం 2, కెరమెరి, కాగజ్నగర్)కేంద్రాల్లో ఉండాల్సిన సిబ్బంది: 30, ప్రస్తుతం ఉన్న వారు: 20 ఖాళీలు10 (ఇందులో ప్రధానంగా మెడికల్ అఫీసర్లు నలుగురు, ఫార్మాసిస్టులు ఆరుగురు), ఓర్అర్హెచ్ఎం(నేసనల్ రూరల్ హెల్త్ మిషన్) కింద కొనసాగుతున్నవి 10: ఆయుర్వేదం విభాగం 3. (ఆడ, గిన్నెధరి, లింగాపూర్), హెూమియో 5:( ఆసిఫాబాద్, ఈజ్గాం, పెంచికల్ పేట, రెబ్బెన, తిర్యాణి. యూనానీ 2: (జైనూర్, కౌటాల). మొత్తం సిబ్బంది 30: పని చేస్తోంది 18 ఖాళీలు 12(ఇందులో మెడికల్ అఫీసర్లు ఇద్దరు, ఫార్మసిస్టులు ఆరుగురు, మిగిత ఇతర సిబ్బంది) ఇప్పటికైనా అధికారులు స్పందించి ఖాళీలు భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.

---



# చైనా మంజా సీజ్

## ఇద్దరిపై కేసు నమోదు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

దుకాణాల్లో అక్రమంగా విక్రయిస్తున్న నిషేధిత చైనా మంజాను సీసీఎస్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆసిఫాబాద్. కాగజ్ నగర్ పట్టణాల్లో సీసీఎస్ పోలీసులు వేర్వేరుగా సోదాలు నిర్వహించగా.. 54 చైనా మంజా రీల్స్ లభ్యమయ్యాయి. చైనా మంజా సీజ్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీసీఎస్ సీఐ బుద్దే రవీందర్ తెలిపారు. చైనా మాంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. వాహనాలు ఎక్కువ తిరిగే రద్దీ ఉన్నచోట గాలి పటాలను ఎగుర వేయొద్దని. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై ప్రలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చైనా మంజాతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. పట్టణంలో ఎవరైనా చైనా మాంజా విక్రయించిన, అక్రమ రవాణా చేసిన స్థానిక పోలీసులకు లేదా 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాల ని ప్రజలను ఆయన కోరారు.

# ఎస్టిపిపి ఏరియా ఎస్టి లైజన్ ఆఫీసర్‌గా దేవేందర్

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

సింగరేణి ఎస్టిపిపి కి నూతన ఎస్టి లైజన్ ఆఫీసర్‌గా డి. దేవేందర్ సింగ్, ఈఈ, ని నియమిస్తూ కార్పోరేట్ జీఎం(పర్సనల్)(ఐఆర్ అండ్ పిఎం) ఉత్తర్వులు జారి చేశారు. . శుక్రవారం జరిగిన జరిగిన ఒక సమావేశంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని డి. దేవేందర్ సింగ్, ఈఈ కి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు, ఎస్టిపిపి ఉద్యోగులు డి. దేవేందర్ సింగ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి సభ్యుడు డి. దేవేందర్ సింగ్ మాట్లాడుతూ, తనను ఎంపిక చేసిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులాకు, సభ్యులందరికి కృత్తతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా, ఎస్టిపిపి ఎస్టి లైజన్ ఆఫీసర్ డి. దేవేందర్ సింగ్ , ఎస్టిపిపి ఎస్టి బ్రాంచ్ అధ్యక్షులు బి. తిరుమల్, ఎస్వో టు ఈడి కే వెంకటయ్య, బిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కేవి శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేశారు.. తిరిగి పంపారు..!

## కొనుగోలు చేసిన సోయా పంట నాణ్యతగా లేదంటూ తిరస్కరించిన అధికారులు

**బేల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

బేల మండల కేంద్రంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన సోయాబీన్ పంటను ప్రభుత్వం నిరాకరించింది. నాణ్యత లేదంటూ అధికారులు సోయా పంటను తిరస్కరిస్తున్నారు. మండలంలో సాంగిడి గ్రామానికి చెందిన రైతు సునీల్ రెడ్డితో పాటు ఇతర రైతులు మొత్తం 450 క్వింటాళ్ల సోయాను అమ్మడానికి మార్కెట్ యార్డు కు తీసుకొచ్చారు. అయితే సొసైటీ అధికారులు సోయను కొనుగోలు చేసి మూడు లారీల్లో దాదాపుగా 220 క్వింటాల సోయను లోడింగ్ చేసి జిల్లా కేంద్రానికి పంపించారు. కానీ పంట నాణ్యత సరిగా లేదంటూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తిరస్కరించారు. దింతో శుక్రవా



రం ఆ మూడు లారీల్లో దాదాపుగా 220 క్వింటాల సోయాను తిరిగి బేల మార్కెట్ యార్డ్‌లో అన్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ప్రకృతి కారణంగా పంట నష్టం జరిగితే తామేమి చేయగలమని రైతు వాపోయాడు.



## కమ్యూనిస్టు ఉద్యమాలతోనే

# పేదలకు న్యాయం

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

దేశంలో కమ్యూనిస్టుల ఉద్యమాలతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. జెండాను ఎగురవేసి కమ్యూనిస్టు పార్టీ పేద వర్గాల కోసం చేసిన పోరాటాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి బుక్ కె రమేష్ భీమ్ రెడ్డి ముత్యం పద్మ కుమారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి



**పెంచికల్‌పేట్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమా న్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని ఎల్కపల్లి, ఎల్లూరు, పెంచికలపేట గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణతో జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ మందు ద్వారా మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుతుపడుతుందని తెలిపారు. ఈ సర్పంచ్‌లు రాంచందర, రవి, ఉస్మాన్ పాల్గొన్నారు.

## అడవి పందుల దాడిలో

# రైతుకు తీవ్ర గాయాలు

**తిర్యాణి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

గోయగాం గ్రామానికి చెందిన మేక భీమేష్ అనే రైతుపై అడవి పందుల దాడిలో తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం పొలం నుంచి ఇంటికి వెళ్తుండగా అకస్మాత్తుగా పందులు గుంపు అతనిపై పడ్డాయి. భీమేశ్ కేకలు వేయడంతో సమీపంలోని రైతులు అక్కడికి చేరుకుని పందులను తరిమికొట్టారు. గాయాలతో ఉన్న భీమేశ్ స్థానిక ఆసుపత్రికి తరలించారు. పందుల సంచారంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

# బరంపూర్ గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం

**తలమడుగు, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

70 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పంచాయతీకి ఎన్నికలు జరిగినా బరంపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. మండలం లోని బరంపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 69 సంవత్సరాలుగా గ్రామం ఐక్యతతో సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, గ్రామంలో కొందరు చిచ్చుపెట్టారని, అయినా కూడా గ్రామం అంతా ఏకతాటిగా బీఆర్ఎస్ వార్డ్



మెంబర్లు, సర్పంచును ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. తప్పకుండా గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ముదుపు కేదారేశ్వర్ రెడ్డి, సామాజిక కార్యకర్త ముదుపు మౌనిష్ రెడ్డి, బరంపూర్ సర్పంచ్ మెస్రం దేవరావు ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి, మాదురి మల్లేష్, బోథ్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్, మండల కన్వీనర్ తోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేంద్రీకృతమైన అవినీతి

**కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ**
**అవినీతి పార్టీలకు ఆదిలాబాద్ నుంచే పాతరేయాలి**
**నీతికి, నిజాయితీకి, ప్రతిరూపం వాజ్‌పేయి**
**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం రెండేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానిది కరప్షన్ పాలన అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే కేంద్రీకృతమైన అవినీతికి పాల్పడేదని, కానీ ప్రస్తుత కాం గ్రెస్ ప్రభుత్వంలో సీఎం నుంచి మొదలుకొని మంత్రుల వరకు అందరూ అవినీతికి పాల్పడుతూ వికేంద్రీకృతమైన అవినీతికి తెరలేపారని ధ్వజమెత్తారు. అందుచేతనే ఈ అవినీతి పార్టీలను పాతరేసేందుకు ఆదిలాబాద్ నుంచే మార్పు మొదలు పెట్టాలని పిలుపునిచారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ బలపర్చగా, గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్‌తో కలిసి సర్పంచ్‌లను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందని, కానీ ప్రత్యేక రాష్ట్రమేర్పడ్డాక బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాం లో తెలంగాణ పరిస్థితి అంధకారంగా మారిందన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే రాష్ట్ర పరిస్థితి బాగుపడుతోందన్నారు. అందుకోసం అసెంబ్లీలో బీజేపీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణగా మారుస్తా మన్న కేసీఆర్ తన కుటుంబాన్ని మాత్రమే బంగారు కుటుంబంగా మార్చుకున్నారని, రాష్ట్రాన్ని మాత్రం అప్పుల ఊబిలోకి నెట్టేశారని మండిపడ్డారు. దీంతోనే కేసీఆర్‌ను ప్రజలు ఫామ్ హౌస్‌కే పరిమితం చేశారని పేర్కొన్నారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలను బానిసలుగా మార్చి, అవినీతి ద్వారా డబ్బులను దోచుకున్నారన్నారు. ఆ డబ్బుల కోసం కేసీఆర్ కుటుంబ సభ్యులు ఇప్పుడు రోడ్డున పడ్డారని ఆరోపించారు. నీతికి, నిజాయితీకి, అభివృద్ధికి ప్రతిరూపం ఆనాటి ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయి అని ఆయన అడుగుజాడల్లో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులు ధర్నా

**ఆర్టీసీ డ్రైవర్‌పై అక్రమంగా నమోదు చేసిన కేసును ఎత్తి వేయాలి డిమాండ్**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం దేవులగూడా వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు వెనుక నుంచి బులెరో వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తప్పు లేని ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామారావుపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి జైలుకు పంపడం తీవ్ర అన్యాయమని ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనను నిరసిస్తూ శుక్రవారం టీజీఎస్ ఆర్టీసీ డిపో గేట్ ఎదుట ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి దివాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదానికి కారణమైన బులెరో వాహనం డ్రైవర్‌పై చర్యలు తీసుకోకుండా, ఆర్టీసీ డ్రైవర్‌పై అక్రమంగా కేసు నమోదు చేయడం బాధాకరమని, ఈ విషయంలో డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. కేసును పునఃపరిశీలించి డ్రైవర్ రామారావుకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఫిక్, తాహెర్ రాజు, హరినివాస్, బాలు, విలాస్, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# రైతు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల భవిష్యత్తుపై, రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తో పాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, తో పాటు అఖిల పక్ష రైతు సంఘం నేతలతో కలిసి మంత్రులకు పత్రాన్ని అందజేసి, పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పలు సార్లు పర్యటిస్తున్నారే తప్ప అభివృద్ధి ఫలితం శూన్యం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు స్థానికంగా ఉన్నతమైన విద్యను అందించే దిశగా కృషి చేయడం జరిగిందన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, బిఎస్సి నర్సింగ్ కాలేజ్ పనులు ముందుకు సాగకపోవడంలో



నిర్లక్ష్యం తగదు అన్నారు. స్థానిక ఎంపీ ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలో విఫలమవుతున్నారన్నారు. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ ఏర్పాటుకు ఎలాంటి సర్వేలు గానీ, పనులు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి



**జైపూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

**జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి చిరంజీవి, ఉన్నతాధికారులకు సర్పంచుల వినతి**

చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని పెగడపల్లి సర్పంచ్ రామగిరిరాం కోరారు. శుక్రవారం జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి చిరంజీవి, ఉన్నత అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన అనంతరం ఆయన పెగడపల్లి గ్రామ అభివృద్ధి, నిరుద్యోగ సమస్యలపైన చర్చించారు. అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కారానికి పాటుపడుదామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మాజీ సర్పంచులు పడాల మల్లా గౌడ్, రాజా గౌడ్, రిక్కుల అంజిరెడ్డి, మద్దుల మల్లారెడ్డి, మద్దుల మనోహర్ రెడ్డి, ప్రభాకర్ చారి, దూస భాస్కర్, బొప్ప రమేష్, పాలమాకుల రాజేందర్ రెడ్డి, రిక్కుల శేఖర్ రెడ్డి, నరెడ్ల కృష్ణారెడ్డి, పెనుగొండ రాజేశం, చిలకని శ్రావణ్, రామగిరి మధు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్‌లో పాత్రికేయుల ర్యాలీ

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇంటి స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి నాలుగు రోజులకు చేరుకున్నాయి. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్మల పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించి ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. దీక్ష చిత్రం వద్ద చేపట్టుతున్న నిరసనకు ఉపాధ్యాయ సంఘం నేతలు దేవేందర్‌రెడ్డి, బీసీ సంఘం నేత తటకరి సాయ న్న, పోతన గంగాధర్, బీఆర్ఎస్ సోషల్ మీడి యా ఇంచార్జ్ రిజ్వాన్, సంస్కృత భాషా ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు వెంకట్, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

**జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే**

గత నాలుగు రోజులుగా ఇండ్ల స్థలాల కొరకు జర్నలిస్టులు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు నిర్మల్ ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. శుక్రవారం ఆయన నిరసన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల దీక్షకు మద్దతు తెలుపుతున్నామని, మీ సమస్యల పరిస్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు.

**ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల వినూత్న నిరసన**

నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా నాలుగవ రోజు జర్నలిస్టులు వినూత్న నిరసన తెలిపారు. తమకు కావాల్సింది ఇళ్ల స్థలమేనని తెలియజేస్తూ, అట్ట ముక్కలతో ఇల్లు, స్థలం ఆకారాన్ని తయారు చేసి నిరసనను తెలియజేశారు. విలేకరి భోజన్న వెరైటీ ఆలోచన చేశాడు.






# శీతల గాలులతో వణుకుతున్న ఏజెన్సీ జనం



**జిల్లాలో పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు ఇబ్బందులు పడుతున్న జనం**

**ఉట్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలంలోని గంగన్నపేటలో కమ్ముకున్న పొగమంచు ఆదిలాబాద్ టౌన్: జిల్లాలో చలితీవ్రత క్రమం గా పెరుగుతోంది. రోజు రోజుకు కనిష్ట ఉష్ణో గ్రతలు పడిపోతుండడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. శుక్రవారం 7.2 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. శీతల గాలులు తోడవడంతో జనం ఉదయం, సా యంత్రం వేళల్లో బయటకు వచ్చేందుకు జం కుతున్నారు. చలి మంటలు కాగుతూ ఉపశ మనం పొందుతున్నారు. మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తోంది. చలి ప్రభావంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. రానున్న రోజు ల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చలి అధికంగా ఉంది. రైతులు వేకువజామున చేల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పొగ మంచు ప్రభావంతో వాహనదారులు పగటి పూట కూడా లైట్లు వేసుకుని నడపాల్సిన పరి స్థితి. మరోవైపు ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీ తం. పేపర్బాయ్లు, పారి శుద్ధ్య కార్మికులు, స్వెట్టర్లు ధరించి తమ పనులకు హాజరవుతు న్నారు. ఆస్తమా బాధితులు అప్రమత్తంగా వైద్యులు సూచిస్తున్నారు.



# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి

- కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణ
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు
- 930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం

**మేడారం, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయని, నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ నిర్మాణ పనులు, ఆదివాసీల మూలాలు, జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. వచ్చే జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని, ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.

పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఓకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని, దీనిని వాడకం చేయడం వలన పూర్వంలో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఓకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.

చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని, భక్తులందరూ విజయవంతానికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని, నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రూ.251 కోట్లు మంజూరు చేశారని, మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని, నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు చేశారని, ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని అన్నారు.

గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్టంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయని వివరించారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

## - మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష

మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు అదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈట వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట వేస్తున్నాం: సీతక్క



శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారని, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క- సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు.



## సాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక 'వీర్ బాల్ దివస్'

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సాహిబ్జాదేస్ త్యాగానికి వీర్ బాల్ దివస్ ప్రతీక అని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో శుక్రవారం రాత్రి వీర్ బాల్ దివస్ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. గురు గోవింద్‌సింగ్ కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నాయకులు రావుల రాంనాథ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలికిన నాయకులు



**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం రాత్రి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాజులపేట్‌లో గల బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పార్టీ మద్దతుతో నూతనంగా గెలుపొందిన సర్పంచులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, రావుల రాంనాథ్, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మార గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఖాప్రి గ్రామంలో ఇందిరమ్మ గృహాల పరిస్థితిని వావుదం గ్రామ సర్పంచ్ కోరెంగ జుగాదిరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరియు ఇప్పటికే పూర్తైన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, మౌలిక సదుపాయాల లేమి వంటి అంశాలపై లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిజమైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ జుగాదిరావు సూచించారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు


**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సీసీఎస్ సీఐ బుద్దే రవీందర్ తెలిపారు. కౌటాల మండలంలోని శీర్ష శివారులో కొందరు పేకాట ఆడుతున్న వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం సా యంత్రం దాడులు నిర్వహించగా ముగ్గురు పేకాట రా యుళ్లు పట్టుబడ్డారు. మరో నాలుగు పారిపోయారు. వీరి వద్ద నుంచి 19 వేల 180 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

# ఆలయ పనులను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్సీ

**చెన్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ నియోజక వర్గంలోని కోటపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ, శివాలయ గుడి నిర్మాణ పనులను శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ పరిశీలించారు. గుత్తేదారును నాణ్యతతో పనులు నిర్మించాలని, ఏ విషయంలోనూ వెనుకాడవద్దన్నారు. గుడిలోకి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అం దుబాటులో ఉండేలా నిర్మాణ పనులు జరుగాలన్నారు. మాజీ ఎంఎల్సీ వెంట కోటపల్లి సర్పంచ్ ఆలూరు సంపత్, బెల్లంపల్లి మల్లయ్య, గ్రామస్తులు ఉన్నారు.



## భోసి గ్రామానికి రూ.22 లక్షల నిధులు మంజూరు



**ముథోల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
తానూర్ మండలంలోని భోసి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడకు రూ. 10 లక్షలు, అంగన్‌వాడీ భవనానికి రూ. 12 లక్షలు చొప్పున మొత్తం రూ. 22 లక్షల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం భైంసాలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఈ నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉత్తమ్ బాలేరావ్, బుట్టి ప్రసాద్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాలు

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల కార్యక్రమం శుక్రవారం పారమిత హెరిటేజ్ స్కూల్ పద్మనగర్ కరీంనగర్ లో ప్రారంభం అయింది . దిశంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల కార్యక్రమం జరుగునున్నది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సదాశయ ఫౌండేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుండి వచ్చిన వివిధ జిల్లాల విద్యార్థులు,టీచర్లకు మూఢ నమ్మకాలు,అశాస్త్రీయమైన ఆలోచనలు, సైన్స్ పట్ల ఉన్న అపోహలు, తెలియని విషయాలకు ,పాల్గొన్న ప్రొఫెసర్స్ లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ రామచంద్రయ్య, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రసాదరావు లు పాల్గొని వివరణ ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక హన్మకొండ స్టాల్, సదాశయ ఫౌండేషన్ నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన స్టాల్‌లో పాల్గొన్నారు. సంబరాల కార్యక్రమం ఇందులో భాగంగా సదాశయ ఫౌండేషన్, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ వారికి స్టాల్ కేటాయించగా, నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు వ్యవస్థాపకులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పురుషోత్తం, బిక్షపతి, నరహరి,కరీంనగర్ ప్రతినిధులు రాజకనకయ్య, కిషన్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వార్డు సభ్యుడి ఆత్మహత్య

**దిలావర్‌పూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**



ఇంటి నిణం కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలనే మనస్తాపంతో ఇటీవల వార్డు సభ్యుడిగా ఎన్నికైన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానిక ఎస్సై రవీందర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కడ్డాల నరేశ్(31) తండ్రితో కలిసి వ్యవసాయ పనులు చూసుకుంటున్నాడు. వీడీసీలో రైటర్‌గా కూడా పనిచేస్తున్నాడు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏడో వార్డు సభ్యుడిగా పోటీ చేసి గెలిచాడు. సోమవారం పంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రమాణస్వీకారం చేశాడు. అయితే ఇంటి నిర్మాణం కోసం అప్పులు కావడంతో వాటిని ఎలా తీర్చాలని కొంతకాలంగా మదన పడుతున్నాడు. ఈక్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఉరివేసుకున్నాడు. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు చూసి బోరున విలపించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నరేశ్ మృతికి సర్పంచ్ రోజా, నర్సారెడ్డి, శ్రీనివాస్, చిన్నయ్య సంతాపం తెలిపారు.

## కారు ఢీకొని ఒకరు మృతి

**బెల్లంపల్లి,డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు. సంఘటన వివరాలు ఇలావున్నాయి. బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్ కు చెందిన సాయి కుమార్ (28) బైక్ పై వెళుతుండగాను అతివేగంగా వెనుక నుంచి కారు వచ్చి ఢీకొన్నది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి సాయికుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు బెల్లంపల్లి గవర్నమెంట్ ఆస్పత్రిలో కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈమేరకు బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## కుష్టు వ్యాధి సర్వేను పరిశీలించిన అధికారులు

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ మండలంలోని లాండ సాంగ్వి, అర్లి (బి) గ్రామాలలో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్ రావ్, రమేష్ శుక్రవారం పరిశీలించారు. సర్వేలో భాగంగా ఆశా కార్యకర్తలు కుటుంబ సభ్యులందరినీ పరీక్షించాలని, అనుమానితుల పేర్లు నమోదు చేసుకొని వైద్యాధికారుల వద్దకు పంపించాలని సూచించారు. అనంతరం కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## బైక్‌పై నుండి పడి మహిళ మృతి





**లక్ష్మణచాంద, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం ఉదయం గంగా స్నానానికి బైక్‌పై వెళ్తున్న రాధ (45) అనే మహిళ, కూచన్‌పల్లి గ్రామ శివారులో కుక్కలు అడ్డం రావడంతో కిందపడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మణచాంద మండలం రాచాపూర్ గ్రామానికి చెందిన రాధ తన భర్త, అల్లుడితో కలిసి ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై దేవన్న తెలిపారు.

## అడవి పందుల దాడిలో రైతుకు తీవ్ర గాయాలు

**తిర్యాణి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
అడవి పందుల గుంపు దాడి చేయడంతో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డారు. తిర్యాణి మండలం గోయగం గ్రామానికి చెందిన మేక భీమేష్ అనే రైతు.. గురువారం రాత్రి పంటచేనుకు కాపలాగా వెళ్లాడు. శుక్రవారం ఉదయం తిరిగి వస్తున్న సమయంలో అడవి పందుల గుంపు ఒక్కసారిగా రైతుపై దాడి చేసింది. దీంతో భీమేష్ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై తిర్యాణి అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ ను వివరణ కోరగా తమ శాఖ తరపున బాధితుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

# బ్యాక్ గ్రౌండ్ స్టార్స్‌పై తేజ సజ్జా కామెంట్స్..



సినిమా ఇండస్ట్రీలో నెపోటిజంపై ఎప్పటికప్పుడు వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సినీ బ్యాక్ గ్రౌండ్ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని.. ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ ఉన్న స్టార్స్ కే అటు మీడియా కూడా మొదటి ప్రాధాన్యత ఇస్తుందని హీరో నానిని మొదలుకొని హీరోయిన్ మృణాల్ ఠాకూర్ వరకు ఇలా ఎంతోమంది నెపోకిడ్స్ గురించి కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు అనూహ్యంగా బ్యాక్ గ్రౌండ్ ఉన్న స్టార్స్ కి కూడా తిప్పలు తప్పడం లేదు అంటూ హీరో తేజ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.నిజానికి బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ గత కొన్ని ఇంటర్వ్యూలను మనం గమనిస్తే.. ఆమె బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన వారి కంటే నెపోకిడ్స్ కి ఎక్కువ ఇబ్బందులు ఉంటాయని చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తేజ సజ్జ చేసిన కామెంట్స్ వింటుంటే.. అప్పుడు జాన్వీ చేసిన కామెంట్లు నిజమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ ను మొదలుపెట్టి.. అతి తక్కువ సమయంలోనే పదుల సంఖ్యలో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్న తేజ.. తొలిసారి సమంత - నందిని రెడ్డి కాంబినేషన్లో వచ్చిన ఓ బేబీ చిత్రం ద్వారా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ ను మొదలుపెట్టారు. ఆ తర్వాత జాంబిరెడ్డి సినిమాతో పూర్తిస్థాయి హీరోగా మారిన ఈయన.. హనుమాన్ సినిమాతో ఏకంగా పాన్ ఇండియా సెలబ్రిటీ అయిపోయారు. ఇటీవల వచ్చిన మిరాయ్ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకొని యంగ్ హీరోలు కూడా సాధించని రికార్డులను క్రియేట్ చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.అలా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. వరుస విజయాలను తన ఖాతాలో వేసుకుంటున్న తేజ సజ్జ తాజాగా ఒక చిట్ చాట్ లో పాల్గొన్నారు. అందులో భాగంగానే కెరియర్ విషయాలు, తనపై వచ్చిన ట్రోల్స్ గురించి కూడా ఆయన స్పందించారు. తేజ మాట్లాడుతూ.." నేషనల్ అవార్డు వచ్చిన చిత్రాలపై విమర్శలు చేస్తున్నారు. పెద్దపెద్ద హీరోలను కూడా ట్రోల్స్ చేస్తున్నారు. ఇక ట్రోల్స్ చేస్తున్నారు కదా అని ఆలోచిస్తూ కూర్చుంటే ముందుకు వెళ్లలేము. ఇప్పుడు కాకపోతే కొన్నేళ్ల తర్వాత అయినా కూడా వాస్తవాలు బయటకు వస్తాయి. సమయం వచ్చినప్పుడు మన విలువ అందరికీ తెలుస్తుంది.ముఖ్యంగా విమర్శించే వారిని దృష్టిలో పెట్టుకుంటే మనం భవిష్యత్తులో ముందడుగు వేయలేము. నిజానికి మనకంటూ ఒక గుర్తింపు వచ్చిన తర్వాత ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇక్కడిదాకా వచ్చాము అని చెప్పడం కంటే.. ఆడియన్స్ వల్లే ఈ స్థాయిలో ఉన్నాము అని చెప్పుకోవడం చాలా బెటర్.. ఎందుకంటే బ్యాక్ గ్రౌండ్ ఉన్న వాళ్లకి కూడా ఇదే రేంజ్ లో ఇబ్బందులు, ఒత్తిడి ఎక్కువగా ఉంటాయి. ఈ విషయాన్ని అందరూ గమనించాలి" అంటూ ఆయన తెలిపారు. మొత్తానికైతే తేజ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో నెపోకిడ్స్ కి కూడా తిప్పలు తప్పవా అంటూ అభిమానులు నెటిజన్స్ కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఏ రంగంలోనైనా సత్తా చాటాలంటే ప్రతిభతో పాటూ అదృష్టం కూడా ఉండాల్సిందే అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.

# దక్షిణాదిలో నటించడం ఓ వరంలా భావిస్తా

క్షకుల దృష్టిలో ఉండటం వృత్తిలో ఒక భాగం.. అది ఆ ఉద్యోగ స్వభావమని అంటోంది అందాల తార మృణాల్ ఠాకూర్. పాత్రల ఎంపికలో ప్రత్యేకత.. సహజమైన నటనతో అభిమానుల్ని మెప్పించే కథానాయికీమె. ఇటీవలే అజయ్ దేవగణ్‌తో కలిసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోన్న మృణాల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన సినీప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది."ఈ మధ్య నేను దేని గురించి పెద్దగా ఆలోచించడం లేదు. నా వృత్తే నా లోకం. పనిపై మాత్రమే దృష్టి పెడుతున్నా. సినిమాలకు ఒకే చెప్తున్నా.. డబ్బింగ్ పూర్తి చేస్తున్నా. ఇదే నా ప్రపంచం. మరికొద్ది రోజుల్లో కొత్త ఏడాదికి స్వాగతం చెప్పబోతున్నాం. 2025 నాకు ప్రయోగాత్మక సంవత్సరం. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలోని 'డెకాయిట్', రొమాంటిక్ జానర్‌లో రూపొందిన 'హై జవానీ తో ఇష్క్ హోనా' లాంటి పలు వైవిధ్యమైన జానర్లను ప్రయత్నించాను. సినిమా సెట్స్‌లో ఉండడం నాకు బాధ్యతలా అనిపిస్తుంది. నువ్వు ఏ దశలో ఉన్నావని మీరు అడిగితే.. ఇప్పుడిప్పుడే ఒకొక్క అడుగు వేస్తూ ముందుకు వెళ్తున్నానని చెప్తా"."కొన్నేళ్లుగా దక్షిణాదిలో, బాలీవుడ్‌లో మంచి అవకాశాలను అందుకుంటున్నా. ఈ రెండు ప్రపంచాల మధ్య ఉత్తమమైన వాటిని ఆస్వాదిస్తాను.. తప్పొ సరిహద్దుల గురించి పట్టించుకో. కేవలం ఇదొక భాషా వ్యత్యాసం మాత్రమే. చిత్రీకరణ కొంచెం భిన్నంగా ఉంది. రెండు పరిశ్రమల్లో షూటింగ్ చేయగలగడం.. ఎక్కువ మంది ప్రేక్షకులకు మంచి చిత్రాల్ని అందించడం నాకు సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమాభిమానాలకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. అయితే దక్షిణాది చిత్రాల్లో నటించడమనేది నా ప్రణాళికలో లేదు. కనీసం ఎప్పుడూ అనుకోని విషయం ఇది. కానీ ఈ అవకాశాన్ని ఒక వరంలా భావిస్తాను"."సాధారణంగా నటీనటులందరూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, ఫొటోలు పెట్టడానికి ప్రత్యేక టీమ్‌ను పెట్టుకుంటారు. నేను అలా కాదు. అలాగే ఎప్పుడు కూడా నా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను పోస్టులతో ప్రజాదరణ పొందడానికి, లైక్‌లు, ఫాలోయింగ్ పెంచుకోవడానికి ఒక సాధనంగా పరిగణించలేదు. ఇతరుల కోసం పోస్ట్ చేయను. నా కోసం నేను పోస్ట్ చేస్తాను. ప్రేక్షకులకు దగ్గరగా ఉండే మార్గాల్లో ఇదీ ఒకటి. ఇది నాకు ఒక జ్ఞాపకాల మ్యూజియం లాంటిది. నా ప్రొఫైల్‌ను చూసే అభిమానులు నన్ను నిజమైన వ్యక్తిగా చూడాలని కోరుకుంటున్నా. ఇతరులు ఏమనుకుంటున్నారో పట్టించుకోకుండా.. మన పనిని కొనసాగించాలనే సూత్రాన్ని అనుసరిస్తాను".



# రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ధురంధర్..



బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ లీడ్ రోల్ లో నటించిన ధురంధర్ మూవీ రీసెంట్ గా థియేటర్స్ లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో దూసుకుపోతోంది. డిసెంబర్ 5వ తేదీన రిలీజైన ఆ చిత్రం.. ఇప్పటికీ భారీ వసూళ్లు సాధిస్తూనే ఉంది.ఊహించని విజయం అందుకున్న ధురంధర్ మూవీ.. ఇప్పుడు అందరూ ఊహించినట్లుగానే అరుదైన ఫీట్ ను సొంతం చేసుకుంది. ప్రతిష్ఠాత్మక రూ.1000 కోట్ల క్లబ్ లోకి అడుగుపెట్టింది. ఇప్పటివరకు వరల్డ్ వైడ్ గా రూ.1006 కోట్ల వసూళ్లు సాధించింది. ఆ క్లబ్ లోకి చేరిన తొమ్మిదో సినిమాగా ఘనత సాధించింది ధురంధర్.అయితే ఇప్పటికే రూ.1000 కోట్ల క్లబ్ లో బాలీవుడ్ నుంచి మూడు సినిమాలు దంగల్, జవాన్, పఠాన్ ఉండగా.. ఇప్పుడు వాటి చెంతకు ధురంధర్ చేరింది. టాలీవుడ్ కౌంట్ తో సమం కూడా చేసింది.ఎందుకంటే.. ఇప్పటికే తెలుగు నుంచి నాలుగు (బాహుబలి-2, పుష్ప-2, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ) చిత్రాలు ఆ క్లబ్ లో ఉన్నాయి.మరో విశేషమేమిటంటే.. ధురంధర్ కు రిలీజ్ కు ముందు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. దాంతోనే సినిమా రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు ఏ సర్టిఫికెట్ తో ప్రతిష్ఠాత్మక రూ.1000 కోట్ల క్లబ్ లో చేరిన మొదటి చిత్రంగా ధురంధర్ రికార్డు క్రియేట్ చేసింది. సినీ ఇండస్ట్రీలో అరుదైన ఘనత సొంతం చేసుకుంది.అదే సమయంలో ధురంధర్.. మరో రికార్డు క్రియేట్ చేసింది. 2025లో భారత్ లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. భారత్ లో ఇప్పటి వరకు రూ.668 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో ఇప్పటి వరకు ఉన్న వివిధ బ్లాక్ బస్టర్ సినిమాలు క్రియేట్ చేసిన రికార్డులను బ్రేక్ చేసి మరిన్ని వసూళ్లు సాధించేలా కనిపిస్తోంది.అయితే ధురంధర్ మూవీ 21వ రోజు రూ.26 కోట్లను సాధించింది. ప్రపంచవ్యాప్తంగా 4,753 థియేటర్‌లలో విజయవంతంగా రన్ అవుతోంది. అంతే కాదు.. అటు హీరో రణవీర్ సింగ్..ఇటు డైరెక్టర్ ఆదిత్య ధర్ కెరీర్స్ లో కూడా అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. వారిద్దరిలో ఫుల్ జోష్ నింపింది ధురంధర్.ఇక సినిమా విషయానికొస్తే..రణవీర్ తో పాటు సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్, సారా అర్జున్, రాకేష్ బేడీ కీలక పాత్రల్లో నటించారు. జియో స్టూడియోస్, B62 స్టూడియోస్ బ్యానర్లపై జ్యోతి దేశ్‌పాండే, ఆదిత్య ధర్, లోకేష్ ధర్ రూపొందించారు. శాశ్వత్ సచ్ దేవ్ మ్యూజిక్ అందించారు.

# బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' జోరు..



యంగ్ హీరో రోషన్ మేక నటించిన లేటెస్ట్ మూవీ 'ఛాంపియన్' థియేటర్లలో మంచి జోష్ చూపిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా నిన్న ఆడియెన్స్ ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే సినిమాకి పాజిటివ్ టాక్ రావడంతో, బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ కూడా చాలా స్ట్రాంగ్ గా ఉన్నాయి.ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఏంటంటే.. రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకి బెస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే ఈ మూవీ దాదాపు రూ. 2 కోట్ల గ్రాస్ రాబట్టింది. ఇక వరల్డ్ వైడ్ కలెక్షన్స్ విషయానికి వస్తే.. మొదటి రోజే దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. రోషన్ గత సినిమాలతో పోలిస్తే ఇదే హయ్యెస్ట్ రికార్డ్.స్వప్న సినిమాస్ లాంటి పెద్ద బ్యానర్, ప్రదీప్ అద్వైతం టేకింగ్, మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ యాక్టింగ్ సినిమాకి ప్లస్ అయ్యాయి. సినిమా చూసిన వాళ్లంతా బాగుందని చెప్పడం, సోషల్ మీడియాలో కూడా మంచి బజ్ ఉండటంతో టికెట్ బుకింగ్స్ స్పీడ్ పెరిగాయి.మిక్కీ జె మేయర్ మ్యూజిక్, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ లాంటి నటుల పర్ఫార్మెన్స్ సినిమాకి అదనపు ఆకర్షణగా నిలిచాయి.

# ఓటీటీలో కొత్త మూవీ 'మోగ్లీ'



తన ప్రేమ కోసం యుద్ధం చేస్తున్న ప్రతివాడూ హీరోనే అంటూ థియేటర్స్‌లో సందడి చేశాడు మోగ్లీ. రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా సందీప్‌రాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. డిసెంబరు 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ యువతను ఆకట్టుకుంది. నాయకానాయికల జోడీ, ప్రతినాయకుడి పాత్ర, విజువల్స్, సంగీతం ఈ సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చాయి. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి ఈ మూవీ సిద్ధమైంది. కొత్త సంవత్సరం కానుకగా తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'లో ) జనవరి 1వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈటీవీ విన్ పోస్టర్‌ను పంచుకుంది.మురళీకృష్ణ అలియాస్ మోగ్లీ (రోషన్ కనకాల) ఓ అనాథ. ఎస్సై కావాలనేది లక్ష్యం. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన మోగ్లీ (Mowgli 2025 Review) ఊరి పక్కన ఉన్న అడవినే తన అమ్మగా భావిస్తూ.. చిత్రీకరణల కోసం వచ్చే సినిమా యూనిట్స్‌కు సాయం చేస్తూ జీవనోపాధి పొందుతుంటాడు. అలా ఓ సినిమాకి డూప్‌గా నటించాల్సి వస్తుంది. ఆ క్రమంలోనే ఆ చిత్రబృందంలో డాన్సర్ అయిన జాస్మిన్ (సాక్షి మడోల్కర్)ని చూసి మనసు పారేసుకుంటాడు. ఆమె వినలేదు, మాట్లాడలేదు. అయినా ఇద్దరి మనసులు కలుస్తాయి. తాను రాముడైతే, జాస్మిన్ సీత అంటాడు మోగ్లీ. అంతా సవ్యంగా సాగిపోతుందనుకుంటే సీతారాముల్లాంటి ఆ జంట మధ్యకు రావణుడిలా వస్తాడు క్రిస్టోఫర్ నోలన్ (బండి సరోజ్‌కుమార్) అనే ఎస్సై. సీత లాంటి జాస్మిన్‌పై కన్నేస్తాడు. ఎలాగైనా ఆమెని లోబరుచుకోవాలని పథకం పన్నుతాడు. దాంతో మోగ్లీ, జాస్మిన్ అరణ్యవాసం చేయాల్సి వస్తుంది. మోగ్లీ తన జాస్మిన్‌ని క్రిస్టోఫర్ నోలన్ నుంచి కాపాడుకోగలిగాడా, లేదా? అనేదే చిత్ర కథ.







# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

- పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి
- సాగులో సహజసిద్ధమైన పద్ధతులు అనుసరించాలి
- ఆదిలాబాద్ జిల్లాలో మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక చర్యలు..
- త్వరలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు
- రిమ్స్‌లో నూతన క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభం

## ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం






(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం వైద్య విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మన దేశ విద్యార్థులు వైద్య విద్య కోసం ఇతర దేశాలకు వెళ్తున్నారని అక్కడ నాసిరకం విద్యను అభ్యసిస్తున్నారని.. అలాంటివి జరగకుండా మనదేశంలోనే నాణ్యమైన వైద్య విద్యను అందించేలా ప్రధాన మంత్రి మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందుకు దేశంలో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల స్థాపించడంతో పాటు మెడికల్, పీజీ సీట్లు పెంచేలా యోచిస్తున్నారని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 23.75కోట్లతో రిమ్స్‌లో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్‌ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉండే ప్రాంతమని.. వ్యవసాయం తప్పితే మిగితా రంగాల్లో ఉపాధి తక్కువగా ఉంటుందని తెలిపారు. గతంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన జాతీయ రహదారులు నేడు అనేక ఫలితాలు ఇస్తున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 1.50.లక్షల కోట్లతో జాతీయ రహదారులను నిర్మిస్తోందని.. మరో రూ.80వేల కోట్లతో పైప్ లైన్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. ప్రధాన మంత్రి సడక్ యోజన కింద ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామాలకు రోడ్లు వేసినట్లు తెలిపారు. మంచిర్యాలకు గ్రీన్ ఫీల్డ్ హైవే వస్తోందని.. ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ కోసం కేంద్ర ప్రభుత్వం సర్వే చేయిస్తోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లాలో రూ.1.20కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ 30కోట్లతో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మించిందని చెప్పారు.రానున్న రోజుల్లో మన ప్రాంతంలోనే మంచి హాస్పిటల్‌లు అందుబాటులోకి వస్తాయని.. రంగు మారిన సోయా పంట కొనుగోలు విషయమై ఆ శాఖ మంత్రితో మాట్లాడి కొనుగోలు చేసేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాజకీయాలు స్నేహ పూర్వకంగా ఉండాలని.. గతంలో పీవీ నర్సింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో భారత ప్రతినిధిగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు వాజ్పేయిని ఐక్య రాజ్య సమితికి పంపించారని గుర్తు చేశారు. గతంలో రామగుండంకు ప్రధాన మంత్రి వస్తే ఆ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనలేదని తెలిపారు. అలాంటి రాజకీయాలు మంచివి కావని అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోపక్క వ్యవసాయంలో రసాయనాలు అధికంగా వాడటం కారణంగా కొత్త రోగాలు వస్తున్నాయని సహజం సిద్దమైన వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా తిండి దినుసులు పండించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. పత్తి పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని హామీనిచ్చారు.

### వైద్యులను నియమించేలా కృషి చేస్తా
### రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆదిలాబాద్ జిల్లాకు ఎంత చేసినా తక్కువేనని వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాతో మాట్లాడి జిల్లాకు అవసరమైన వైద్యులను నియమించేలా కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఉస్మానియా ఆసుపత్రి కోసం రూ. 2700కోట్లు, ఆరోగ్య శ్రీ రూ. 10లక్షలకు పెంచడం.. డాక్టర్‌లు, స్టాఫ్ నర్సుల నియామకం చేపట్టినట్లు గుర్తు చేశారు. డాక్టర్‌లు రోగులకు చికిత్స లతో పాటు సలహాలు అందించాలని రోగాలు రాకుండా జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ఆదిలాబాద్ లో ఎయిర్పోర్ట్ త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని.. కొంతైనా నిరుద్యోగ సమస్య తీరుతుందని చెప్పారు. క్రీడలకు సంబంధించి ఇంప్రూవ్ చేయాలని.. రంగు మారిన సోయా పంటను కేంద్రం కొనుగోలు చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతానని పేర్కొన్నారు.

### జిల్లా అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి
### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని ఎంపీ గోడం నగేష్ అన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే ఆదిలాబాద్ పాటు సమీప జిల్లాల ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్య రంగంలో ఈ ప్రాజెక్టు మైలురాయిగా నిలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అలాగే జిల్లాలో ప్రతిపాదిత ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక,పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు తాను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.

### ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుతో దశ మారనుంది
### ఎమ్మెల్యే పాయల్ శంకర్..

ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు. రిమ్స్ ఆసుపత్రిని అత్యాధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేయడం వల్ల పేద,మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కల నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయని, ఇది ఆదిలాబాద్ భవిష్యత్తును మారుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య,దండే విఠల్, గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, ఆర్డీవో స్రవంతి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రి పర్యటనలో పోలీసుల అత్యుత్సాహం..

ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని మీడియా ప్రతినిధులు ఆరోపించారు. రిమ్స్‌లో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించేందుకు కేంద్ర మంత్రి వచ్చారు. అయితే పోలీసులు మీడియా సభ్యులను లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు. దీంతో మీడియా ప్రతినిధులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కేంద్ర మంత్రి కార్యక్రమం కవరేజ్ చేయమని పేర్కొనడంతో ఎమ్మెల్యే పాయల్ శంకర్ కల్పించుకొని మీడియా ప్రతినిధులను సముదాయించారు. దీంతో గొడవ సద్దుమణిగింది.

















# త్వరలోనే ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న ఎయిర్‌పోర్ట్ (విమానాశ్రయం) నిర్మాణ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక ఎయిర్‌పోర్ట్ మైదానాన్ని సందర్శించి, విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ స్థలం యొక్క మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలను వారు ఈ సందర్భంగా అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూమి యొక్క సరిహద్దులు, అందుబాటులో ఉన్న విస్తీర్ణంపై అధికారులు మ్యాపింగ్‌ను మంత్రికి చూపించి, వివరాలను నివేదించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఈ విమానాశ్రయం నిర్మాణం ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాలన్నింటినీ దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం ఉంటుందని ఆశిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే, ఈ ప్రాంత ప్రజల రవాణా, వ్యాపార అవసరాలు తీరుతాయన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రక్రియలో మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ విమానాశ్రయం భవిష్యత్తులో ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని ఆయన



విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎస్పీ అఖిల్ మహాజన్, విమానాశ్రయాల అథారిటీ ఆఫ్ ఇండియాకి చెందిన ఇంజినీర్లు, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాదేశిక ఎన్నికల్లోనూ సత్తా చాటాలి



## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన
## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలి - మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోరుకునే ప్రజా పాలనకొనసాగిస్తుందని రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రత్నా గార్డెన్‌లో డీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆయన అభినం దించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారందరిని శాలువాలతో సత్కరించారు. సర్పంచ్ ఎన్ని కలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులు సత్తాచాటారని అ లాగే రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇం తకు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకు ఆయా గ్రామాల సర్పంచులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హం దన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, రాథోడ్ బాపూరావు, గ్రంథాల య చెర్మన్ మల్లెపూల నర్సయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, బోథ్ అసెబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జి శ్యామ్ నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ భోజారెడ్డి, గోక గణేష్ రెడ్డి,బో రంచు శ్రీకాంత్ రెడ్డి, సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, సంజీవ రెడ్డి, సెద్మకి ఆనంద్ రావు, రాజు యాదవ్, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నే దేశానికి వెన్నెముక

## రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి

**దండేపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నెముక అని, కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతు పక్షపాతి అని రాష్ట్ర గిరిజన ఆర్థికభివృద్ధి కోఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గోదావరి బ్యాక్ వాటర్ సాగుకు విని యెగించుకోవడానికి గాను మండలంలోని గూడెం, ద్వారక, గుడిరేవు గ్రా మాలకు మినీ లిఫ్ట్ ప్రభుత్వం మంజూరు చేయడం పట్ల శుక్రవారం మం డలంలోని మ్యాదరిపేట బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు భారీ కటౌట్‌లకు కాంగ్రెస్ పార్టీ నేతలు, నా యకులు క్షీరాభిషేకం చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, ప్రజా సంక్షేమం కోసం ఆహర్నిషలు కృషి చేస్తుందని, రైతు కళ్లల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమ న్నారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ వంతంగా అన్నిరం గాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నియోజకవర్గ అభి వృద్ధికి నిత్యం పాటు పడుతూ బారీగా నిధులు మంజూరు చేయిస్తున్నాడ న్నారు. గూడెం ఎత్తిపోతల పథకంతో పాటు ఈ మినీ లిఫ్ట్‌లు ఒక బృహ త్తర పథకమని, ఆయకట్టు రైతులకు ఈ ఎత్తిపోతల మినీ పథకం ఓ వ రంలాంటిదన్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షు డు గడ్డం త్రిమూర్తి, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి ప్రే మ్ చందు, పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు వెంకటేశ్వర్లు, సతీష్, మాజీ ఎంపీపీలు గురువయ్య, కాంతరావు, సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.






## బైపాస్ పనులు పూర్తి చేశాకే
# రహదారి విస్తరణ చేపట్టాలి

**చెన్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మాణ దశలో ఉన్న బైపాస్ రహదారిని పూర్తి చేసి వాహనాలను ఆ రహదారి గుండా మళ్లించాకే రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని పలువురు వ్యాపారులు, బాధితులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యాపారులు, బాధితులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు ఎ లాంటి నోటీసులు ఇవ్వకుండానే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని పేర్కొనడం సరికాదన్నారు. అంబేద్కర్ చౌక్ నుంచి రావి చెట్టు వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడితే వందలాది కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోయారు. ముందుగా బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆ రహదారి గుండా వాహనాలను మళ్లించి రాకపోకలు సాగిస్తే కొంత మేరకు ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. ముందుగా బైపాస్ రహదారి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ ఎన్ని ఫీట్ల మేరకు చేపడతారో ముందుగా నోటీసుల ద్వారా తెలపాలన్నారు. తమ తాతల కాలం నుంచి వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. ఇప్పుడు రోడ్డు విస్తరణలో పెద్ద పెద్ద భవనాలను కూలగొడితే తమకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. 40 ఫీట్ల మేరకే విస్తరణప నులను చేపట్టాలని కోరా రు. రోడ్డు విస్తరణ వల్ల పూర్తిగా దుకాణ సముదాయాలు కోల్పో తున్న వ్యాపారులకు ఉపాధి మార్గం చూపాలని మంత్రికి వినతి పత్రం సమర్పించామన్నారు.

## జాతీయ స్థాయి వాటర్ పోలో
# పోటీలకు చరణ్ ఎంపిక

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**



హైదరాబాద్‌లో ఈ నెల 27 నుంచి 29 వరకు జరగనున్న 36వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్-2025 పోటీలకు ఆదిలాబాద్‌కు చెందిన కొమ్ము చరణ్ తేజ్ ఎంపికయ్యారు. సబ్ జూనియర్, జూనియర్ జాతీయ స్థాయి వాటర్ పోలో క్రీడల్లో ఆయన తన ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి, క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారధి, డీవైఎస్‌ఓ శ్రీనివాస్ చరణ్ తేజ్‌ను అభినందించారు.